సమాచారం

కూరగాయల ధరలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో .. టమాట 15, పచ్చిమిర్చి 40–50, బెండ 35, కాకర 50, దొండ 25, దోస 35, ఆలు 25, చామ 70, కీర 25, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 65, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 20, క్యారెట్ 35, చిక్కుడు 65, ఉల్లి 100 (5 కేజీలు), ములక్కాయలు (3) 10 ,క్యాలీఫ్లవర్ (1) 30 సొరకాయ (కేజీ) 20, అల్లం 150, వెల్లుల్లి 120.

అందరికీ నెగిటివ్



పటాన్‌చెరుటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు కొనసాగుతున్నాయి. గురువారం 13 మందికి కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా, అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకుడు మనోహర్ తెలిపారు.ఆర్టీపీసీఆర్ టెస్టులు 11 మందికి చేశామన్నారు.

టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు

రాయదుర్గం: తక్కువ సమయం, భద్రంగా లాజిస్టిక్ సేవలు (కార్గో, పార్సిల్స్, కొరియర్) విభాగం ద్వారా సేవలను అందించేందుకు గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో ఏర్పాట్లు చేసింది. లాజిస్టిక్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్రలలోని అన్ని ప్రధాన నగరాలకు పార్సిల్స్ , కొరియర్ పంపడానికి ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాలకు హెచ్‌సీయూ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజేందర్‌రెడ్డి ఫోన్ నంబర్ 9849567204, 9652267204లో సంప్రదించవచ్చని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

24 గంటలు వైద్యం అందించే ఆసుపత్రులు

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో 24 గంటల పాటు ప్రజలకు వైద్యం అందించే ఆసుపత్రుల వివరాలు..

హైలైఫ్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్	: 88852 62138
శ్రీకర హాస్పటల్	: 040 4747 0000
ప్రణామ్ హాస్పటల్	: 040 2304 2777
హీలెక్స్ ఆసుపత్రి	: 040 4200 7070
లక్ష్మి చిల్డ్రన్ ఆసుపత్రి	: 040 2303 9733
అంకుర చిల్డ్రన్ ఆసుపత్రి	: 040 4939 9999
ఉద్భవ ఆసుపత్రి	: 040 6782 0172
సిద్దార్థ ఆసుపత్రి	: 79933 33301

'షీటీమ్స్'కు ఫిర్యాదు చేయాలంటే..

గచ్చిబౌలి: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయాలంటే .. ఈ నంబర్లకు వాట్సప్ ద్వారా, లేదా ఫోన్ చేసి అయినా ఫిర్యాదు చేయవచ్చు.

- సైబరాబాద్ షీ టీమ్స్‌కు సందేశాలు పంపాల్సిన నంబర్.. 9490617444
- బాలానగర్: 9490617 349
- ఐటీకారిడార్: 9490617352
- మాదాపూర్: 8333993519
- కూకట్‌పల్లి: 9493626811
- జగద్గిర్‌గుట్ట: 9493624561
- మియాపూర్: 9491051421
- పేట్ బషీరాబాద్: 7901114137
- శంషాబాద్: 9490617354
- డయల్ 100 కూడా చేయవచ్చు.

'సంత' జరిగే ప్రాంతాలు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్వార్టర్స్, మైత్రినగర్ మంజీరారోడ్డులో శుక్రవారం సంత నిర్వహిస్తారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సంత కొనసాగుతుంది. ఈ సంతలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, దుస్తులు, ఇతర వస్తువులు లభిస్తాయి.

నేడు 'టై యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్' ఫినాలే

గచ్చిబౌలి: టై యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (టీవైఈ) గ్రాండ్ ఫినాలే కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 9–12 తరగతుల నుంచి హైస్కూల్ విద్యార్థులు లేదా తత్సమాన కళాశాల విద్యార్థులకు నిర్వహించే పోటీ. ఇందులో పాల్గొనే వారికి తరగతి గది సెషన్‌లు, మార్గదర్శకత్వం, వ్యాపార ప్రణాళిక తదితరాల్లో శిక్షణ నిచ్చి పోటీలకు సమాయత్త పరిచే టై గ్లోబల్ చొరవగా చెప్పవచ్చు. ఈ ఏడాది టై హైదరాబాద్ 14 మంది విద్యార్థులను ఎంపిక చేసి 4 టీమ్‌లుగా ఏర్పాటు చేసింది.

క్లుప్తంగా

యమహా షోరూం ప్రారంభం

మియాపూర్ : మియాపూర్ మదీనాగూడలో బ్లూస్క్వేర్ వర్క్‌షాప్ యమహా షోరూమ్‌ను ఇండియా యమహా మోటార్ డైరెక్టర్ కవాయ్ హిడెపూమి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్,డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, షోరూం నిర్వాహకులు మోహన్‌రాజు మహేష్, సత్యనారాయణ, రాజ బహదూర్, కళ్యాణ్, విక్రాంత్ ఉన్నారు.

నిరుపయోగంగా వాటర్ ఏటీఎంలు

- లక్షలాది రూపాయల ప్రజా సొమ్ము దుర్వినియోగం
- కనీసం వేసవిలోనైనా అందుబాటులోకి రాని వైనం

మోతీనగర్: ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సుమారు ఐదేళ్ల క్రితం వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. మూసాపేట డివిజన్ కబీర్‌నగర్, పాండురంగానగర్ ప్రాంతాల్లో వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. అదే విధంగా అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్‌లో ఏర్పాటు చేశారు. కానీ ఒక్క రోజు కూడా స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసిన దాఖలాలు లేవు. లక్షలాది రూపాయలు వెచ్చించి విదేశీ పరిజ్ఞానంతో ఆధునీకరమైన వాటర్ ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేయటంతో ఎప్పుడు పడితే అప్పుడు తక్కువ ధరకు మంచినీరు లభిస్తుందని స్థానికుల ఆశపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి.

- కనీసం వేసవి కాలమైన నాలుగు నెలల పాటు



సఫ్దార్‌నగర్ చౌరస్తాలోని వాటర్ ఏటీఎం



పాండురంగానగర్‌లో బస్‌స్టాప్ సమీపంలోని వాటర్ ఏటీఎం

మంచినీరు అందిస్తాయని ఆశపడ్డారు. ప్రజలు ఆశించిన స్థాయిలో వాటర్ ఏటీఎంల నిర్వహణ సరిగా లేకపోవటంతో అవి కాస్తా దెబ్బతిన్నాయి.

- కబీర్‌నగర్ బస్‌స్టాప్‌లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ఏటీఎం కేంద్రాన్ని తరలించారు. పాండురంగానగర్ బస్‌స్టాప్ సమీపంలో మాత్రం వాటర్ ఏటీఎం ఉన్నా అది ప్రజలకు అందుబాటులో లేక దిష్టిబొమ్మలాగా ప్రధాన రహదారి పక్కన ఉంది.
- సఫ్దార్‌నగర్ చౌరస్తాలో ఉన్న ఏటీఎం కేంద్రం కాలక్షేపానికి కేంద్ర బిందువుగా మారింది. సామాన్యులు ఇంటి నుంచి అడుగు బయట పెడితే డబ్బులు వెచ్చించి దాహాన్ని తీర్చుకోలేని పేదలు వాటర్ ఏటీఎంలో అందుబాటులో ఉంటే ఎంతగానో ఉపయోగపడేవి.
- తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేయటం శుభపరిణామమే. కానీ వాటి నిర్వహణ గాలికొదిలేసి ఒక స్వచ్ఛంద సంస్థకు పర్యవేక్షణను అప్పగించారు. ఆ సంస్థ సిబ్బంది అడపాదడపా మూణ్నాళ్ల ముచ్చటలా వాటర్ ఏటీఎంలను పరిశీలించి చేతులెత్తేశారు.
- కొన్ని నెలల నుంచి వాటర్ ఏటీఎంల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. అటు లక్షలాది రూపాయల ప్రజా సొమ్ము దుర్వినియోగం అయ్యింది. అంతేకాకుండా ఈ వాటర్ ఏటీఎంల నిర్వహణ సరిగ్గా లేనందున అందులోని పరికరాలు కూడా మాయమయ్యే పరిస్థితి నెలకొంది.
- వాటి పనితీరును ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పేద ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పర్యవేక్షణ కరువైంది..



ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం వాటర్ ఏటీఎంలు ఏర్పాటు చేయటం అభినందనీయం. కానీ వాటి నిర్వహణ ప్రైవేట్ సంస్థకు అప్పగించటంతో వాటి పర్యవేక్షణ కరువైంది. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలి.

– మహేందర్, మూసాపేట కార్పొరేటర్

కాపు భవనానికి ఐదెకరాల స్థలం కేటాయించేలా కృషి చేస్తాం

కేపీహెచ్‌బీకాలనీ: కాపుల ఆత్మగౌరవ భవనానికి ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేలా సీఎం కేసీఆర్‌ను ఒప్పిస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంభీపూర్ రాజులు హామీ ఇచ్చారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయూ రోడ్డులోని బీఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జంట నగరాల కాపు సంఘాల ముఖ్య నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వారు హాజరయ్యారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల మాదిరిగానే కాపు భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జంట నగరాల పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేలా ఒప్పించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాపు నాయకులు కోరారు.



కాపు సంఘాల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

– కార్పొరేటర్ సబిహా బేగం



గాయత్రినగర్ పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని పలు బస్తీ, కాలనీల్లో ఉన్న అన్ని పార్కులను సుందరీకరణ చేస్తున్నామని కార్పొరేటర్ సబిహా బేగం పేర్కొన్నారు. గురువారం సున్నం చెరువు సమీపంలోని గాయత్రినగర్ పార్కులో ఆమె పర్యటించారు. అక్కడి వసతులను ఆమె స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటికే ఇండోర్ స్టేడియం, వినాయక మండపం పార్కు, వాటర్ ట్యాంక్ పార్కుల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. గాయత్రినగర్ పార్కులో వాకింగ్ ట్రాక్, బల్లలు, మరుగుదొడ్లు, చిన్నారుల ఆట సామగ్రి సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.సంజీవ్, మాజీ అధ్యక్షుడు చేకూరి హన్మంతనాయుడు, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యానిమల్ కేర్ సెంటర్ తనిఖీ



ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను తనిఖీ చేసి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యానిమల్ కేర్ సెంటర్‌లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని నాలుగైదు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలిపెడుతున్నారని అన్నారు. ఈ సెంటర్‌ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. వీధి కుక్కలతో ఇటీవల జరిగిన దురదృష్టకర సంఘటనలు దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ సుగునందన్‌రెడ్డి, డాక్టర్ లింగస్వామి, మేనేజర్ రోహిత్, పార్టీ నాయకులు షౌకత్ అలీ మున్నా, మోజెస్, పోశెట్టి గౌడ్, జనయ్య, తదితరులు పాల్గొన్నారు.

గెయిన్ సైట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యూనిట్ ప్రారంభం

కూకట్‌పల్లి: ఐడీపీఎల్ కాలనీలో వెంకటరామిరెడ్డినగర్‌లో మహిళల కోసం గెయిన్ సైట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు యూనిట్‌ను గురువారం నిర్వాహకులు ప్రారంభించారు. గతంలో నిర్మాణ్ వొకేషనల్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందిన 100 మంది మహిళలకు ఉపాధి కల్పించామని పేర్కొన్నారు. గెయిన్‌సైట్ సహకారంతో సూరారం కాలనీలో మరో 100 మంది మహిళలకు చేయూత అందజేస్తున్నామన్నారు. అదే విధంగా ఈడీపీ యూనిట్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గెయిన్‌సైట్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ చలసాని, వీపీ, సిద్ధార్థ గుత్తా, రితేష్ అగర్వాల్, మీనాక్షి చిల్లర్, ఆదిత్య మదాడి, మయూర్‌పట్నాల, ఉమా కేసాని పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కాంటాక్ట్ ప్రోగ్రాం చక్కటి వేదిక

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: పబ్లిక్ కాంటాక్ట్‌లో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యానగర్, భాగ్యనగర్ ఫేజ్–3లలో గురువారం అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. ప్రతి కాలనీ, బస్తీల్లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారాని పబ్లిక్ కాంటాక్ట్ మంచి వేదికని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేనా, ఏఈ ప్రశాంతి, వర్కు ఇన్‌స్పెక్టర్లు మహదేవ్, దేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, టౌన్‌ప్లానింగ్ చందు, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేందర్, వీధిలైట్ల సూపర్‌వైజర్ సుధాకర్, లైన్‌మెన్ శివ, ఎస్‌ఎఫ్‌ఏ వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, అధికారులు, కాలనీవాసులు

నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు షురూ



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డినగర్ నుంచి జింకల్‌వాడ, సమతానగర్, దీన్‌దయాల్‌నగర్ వరకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం పనులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల బస్తీలో నాలా రిటర్నింగ్ వాల్ లేని కారణంతో వర్షపునీరు రోడ్లపై పారేదని అన్నారు. రూ.3.96 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నాడు ఎన్నికల్లో గెలిచిన వెంటనే నాలా రిటర్నింగ్‌వాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీ మేరకు నేడు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డీఈ శ్రీదేవి, ఏఈ పవన్‌రెడ్డి, బస్తీవాసులు, బీఆర్‌ఎస్ నాయకులు కంచి భిక్షపతి, సుదర్శన్‌రెడ్డి, సాగర్, రామ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సురేష్‌నాయుడు, హరిప్రసాద్‌నాయుడు, విష్ణు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు సేవ చేయడం అభినందనీయం

నగర మేయర్ విజయలక్ష్మి



మన స్నేహం ఎస్ఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండేషన్ వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ విజయలక్ష్మి

కూకట్‌పల్లి: సమాజ శ్రేయస్సు కోసం తన వంతు బాధ్యతగా మన స్నేహం ఎస్ఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. గురువారం ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో మందిలో సేవా గుణం నింపి, స్నేహభావం పెంపొందించి సంస్థను స్థాపించిన సూరారం కావేరిని కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందించేందుకు తన తోడ్పాటు ఉంటుందని మేయర్ హామీ ఇచ్చారు. ఐదేళ్లుగా సేవలందిస్తున్న వారికి 'మన కీర్తి'పేరిట అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి సౌజన్యంతో మే 16న రవీంద్రభారతిలో అవార్డులు ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి రావాలని మేయర్‌కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డిజేబుల్ యూనియన్ లీడర్ బండ జగనన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ, భువనగిరి జిల్లా అధ్యక్షుడు నాగరాజు, భార్గవి, కూకట్‌పల్లి దివ్యాంగుల అధ్యక్షుడు వేల్పుకొండ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని రిక్షాపుల్లర్స్‌కాలనీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. కంటివెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ హెల్త్ సూపర్‌వైజర్ రవికుమార్, లింగయ్య, లక్ష్మణ్ బాబు, ప్రవీణ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

ఘనంగా ప్రగతి డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ర్యాంప్‌వాక్

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు కూకట్‌పల్లిలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ... మారుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా కొత్త కోర్సులు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రగతి డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ర్యాంప్‌వాక్ ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్‌రావు, మేనేజ్‌మెంట్ డా. నాగయ్య, మురళీధర్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

జీడిమెట్ల: ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీకి చెందిన బుచ్చయ్య(61) తాపీమేస్త్రీ. వారం రోజులుగా అనారోగ్యంగా ఉండటంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈనెల 25వ తేదీన ఉదయం ఇంట్లో భోజనం చేసి బయటకు వెళ్లిన బుచ్చయ్య రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతని కుమారుడు బీరయ్య జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా జీడిమెట్ల పీఎస్ పరిధిలోని హెచ్‌ఎంటీ నిర్జన ప్రదేశంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకున్నాడని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు మృతుడి కుటుంబీకులను పిలిపించి చూపించగా మృతిచెందిన వ్యక్తి బుచ్చయ్యగా వారు గుర్తించారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వర్ణామృత ప్రాసన

కూకట్‌పల్లి: యువ వికాస్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ 5వ ఫేజులో నవయోగ సెంటర్‌లో స్వర్ణామృత ప్రాసన పేరుతో 87 మంది చిన్నారులకు చుక్కలను గురువారం వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు చుక్కలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వర్ణామృత ప్రాశనను స్వచ్ఛమైన బంగారం, రోగ నిరోధకశక్తిని ఉత్తేజపరిచే కొన్ని ద్రవ్యాలు, ఆవు నెయ్యి, తేనెలతో తయారు చేస్తారన్నారు. చుక్కల రూపంలో ఒక ప్రత్యేకమైన సందర్భంలో సరైన మోతాదులో 16 సంవత్సరాల పిల్లలకు ఇస్తామన్నారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజు 2చుక్కలు పిల్లలకు వేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ వికాస్ అధ్యక్షుడు నవీన్ గురూజీ, పీఆర్‌ఓ వికాస తరంగిణి బైలూరు యోగిష్ ప్రభు, విశ్వనాథ్ రాజు, కళావతి, శశికుమారి పాల్గొన్నారు.



నవయోగా సెంటర్‌లో చిన్నారులకు స్వర్ణామృత ప్రాసన చుక్కల మందు వేస్తున్న ప్రతినిధులు

సగరులు ఐక్యంగా ఉండాలి

ఆల్విన్‌కాలనీ: సగర సంఘం జగద్గిరిగుట్ట ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సగరుల కుటుంబానికి చెందిన జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ జయలక్ష్మిని శాలువాతో సన్మానించారు. అనంతరం సగరుల బిడ్డలైన కేపీ దివ్య, సింధుజ, రూపికసాగర్ ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్నందుకు వారిని ప్రశంసించారు. సగరులు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌సాగర్, రాములు సాగర్, భీమయ్య సాగర్, రాంసాగర్, ఎం.రాములు, సత్యనారాయణ, నరసింహ సాగర్, రామకృష్ణ, కొండయ్య, సుదర్శన్‌సాగర్, చంద్రమోహన్ సాగర్, రాము సాగర్, శివసాగర్ పాల్గొన్నారు.



భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మాధవరం రంగారావు, సగర సంఘం నాయకులు

సీపీఆర్‌పై అవగాహన

మియాపూర్ : అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడాలని చందానగర్ సర్కిల్ –21 అధికారి డాక్టర్ కార్తీక్ తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని అంబేడ్కర్ కళ్యాణ మండపంలో పారిశుధ్య సిబ్బంది, ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ హాజరై గుండె వైఫల్యం చెందినపుడు అత్యవసర పరిస్థితిలో ఏ విధంగా సీపీఆర్ చేయాలో శిక్షణ ఇచ్చారు. బాధితుడి గుండెపై కనీసం 30 సార్లు పంపింగ్ చేయాలని, ముడుచుకుపోయిన మెడను నిటారుగా ఉంచి శ్వాస ఆడే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ చీఫ్ మెడికల్ అధికారిణి డాక్టర్ పద్మజ, ఉప వైద్యాధికారిణి డాక్టర్ సృజన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.